అక్షర దర్బార్
voice of the people
www.aksharadarbar.com
వెల ₹5
బుధవారం 11, డిసెంబర్ 2024 | సంపుటి :02 | సంచిక :262 | పేజీలు :05

అదుపు తప్పి చెరువులో పడిన కారు

- ఒకరు మృతి, మరొకరు సేఫ్
- మృతుడు ఏఈఓగా గుర్తింపు

03

14న రేగొండకు మంత్రుల రాక

హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే 05



ఇంకెన్నాళ్లో..

అధికార పార్టీ నేతలను ఊరిస్తున్న పదవులు

తెలంగాణలో నామినేటెడ్ పదవులు అధికార పార్టీ నేతలను ఊరిస్తూనే ఉన్నాయి. త్వరలోనే మిగిలిన నామినేటెడ్ పోస్టుల భర్తీకి రాష్ట్ర సర్కార్ సిద్ధమైందనే ప్రచారం జరుగుతుండటంతో ఆశావహులంతా ఆతృతగా ఎదురుచూస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరి ఏడాది గడిచినా.. ఇప్పటి వరకు పూర్తిస్థాయిలో నామినేటెడ్ పదవులను భర్తీ చేయలేదు. మొదటి విడతలో 37 మందికి వివిధ కార్పొరేషన్లకు ఛైర్మన్లను నియమించిన పార్టీ రాష్ట్ర నాయకత్వం తర్వాత మరో ఏడుగురికి రెండో విడత కింద పదవులు అప్పగించింది. ఇంకా ముఖ్యమైన పలు రాష్ట్రస్థాయి కార్పొరేషన్ ఛైర్మన్లతోపాటు డైరెక్టర్ పోస్టులు, జిల్లా స్థాయి పదవులు భర్తీ కావాల్సి ఉంది. డిమాండ్ అధికంగా ఉండడంతో నాయకత్వం ఆచితూచి ముందుకుపోతోంది. మంత్రివర్గ విస్తరణతోపాటు పీసీసీ కూర్పు ఇప్పట్లో లేకపోయినా.. నామినేటెడ్ పోస్టులు మాత్రం అతి త్వరలోనే భర్తీ చేస్తారన్న టాక్ వినిపిస్తోంది. మరికొద్ది రోజుల్లోనే ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వెలువడుతాయనే సంకేతాలు అందుతున్నాయి. ఈ క్రమంలోనే సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ ఢిల్లీ పర్యటన ఆశావహుల్లో మళ్లీ ఆశలు రేకెత్తిస్తోంది.

– అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి

- నామినేటెడ్ పోస్టుల భర్తీపై మరోమారు చిగురిస్తున్న ఆశలు
- త్వరలోనే పదవుల పందారం అంటూ కాంగ్రెస్‌లో జోరుగా ప్రచారం..
- తొలి విడతలో 37 మందికి.. రెండో విడతలో ఏడుగురికి..
- మలి విడతలో వారికే ప్రాధాన్యం..!
- 12, 13 తేదీల్లో హస్తినలోనే ఉండనున్న ముఖ్యమంత్రి !
- ఏఐసీసీ అగ్రనేతలు, కేంద్రమంత్రులతో భేటీకి ఛాన్స్?
- నామినేటెడ్ పోస్టుల భర్తీపై నిర్ణయం జరిగే అవకాశం

02

దారుణం

- కొంప ముంచుతున్న ఆన్‌లైన్ గేమ్స్.. షేర్ మార్కెట్‌లో పెట్టుబడులు
- సరదాగా మొదలుపెట్టి బానిసలవుతున్న యూత్..
- అప్పులపాలై ఆస్తులు కోల్పోతున్న కొందరు
- ఆత్మహత్యలకు పాల్పడుతున్న మరికొందరు
- ఇటీవల వరుస ఘటనలతో కలకలం
- గత ఏడాది నర్సంపేటలో ఇంటర్ విద్యార్థి..
- ఈ యేడు ఫిబ్రవరిలో డిగ్రీ విద్యార్థి బలవన్మరణం
- తాజాగా మంచిర్యాల జిల్లాలో ల్యాబ్ టెక్నీషియన్ కుటుంబం..
- గడ్డిమందుతాగి ఆత్మహత్యాయత్నం..
- ఎంజీఎంలో చికిత్స పొందుతూ తల్లి, తండ్రి, సోదరి మృతి..
- ప్రాణాపాయ స్థితిలో యువకుడు..

04

ఆన్‌లైన్ గేమింగ్‌కు యూత్ ఎడిక్ట్ అవుతోంది. సరదాగా మొదలుపెట్టి.. ఆ తర్వాత బానిసలై పోతున్నారు. అంతటితో ఆగకుండా కొంతమంది యువకులు అప్పులు చేసి మరి గేమ్స్ ఆడుతున్నారు. ఆన్‌లైన్ గేమ్స్‌తో తమ ఆస్తులను కోల్పోతున్న వారు కొందరైతే.. అప్పుల్లో కూరుకుపోయి చివరకు ప్రాణాలు తీసుకుంటున్న వాళ్లు మరికొందరు. ఆన్‌లైన్ గేమ్స్ కారణంగా ఇప్పటికే అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. తాజాగా మంచిర్యాల జిల్లా తాండూర్ మండలం కాసిపేట గ్రామంలో ఇలాంటి హృదయవిదారక ఘటనే చోటుచేసుకుంది. ఆన్‌లైన్ గేమ్స్.. షేర్ మార్కెట్‌లో పెట్టుబడులు ఓ కుటుంబాన్ని ఛిన్నాభిన్నం చేశాయి. రూ. 30 లక్షలకు అప్పు చేరడంతో పాటు వడ్డీలు పెరిగిపోవడంతో తీర్చేదారి లేక కుటుంబం ఆత్మహత్యకు యత్నించింది. వరంగల్ ఎంజీఎం దవాఖానలో చికిత్స పొందుతూ ముగ్గురు మృతి చెందడం.. మరొకరు కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతుండటం గమనార్హం.

– అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి

డీపీఆర్‌లు సిద్ధం చేయండి

రింగ్ రోడ్డు, ఎయిర్‌పోర్టుకు యుద్ధప్రాతిపదికన భూసేకరణ చేపట్టాలి

- ప్రాధాన్యతా క్రమంలో పనులు చేపట్టాలి
- నిర్ణీత గడువులోగా పూర్తిచేయాలి
- వరంగల్ అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేకదృష్టి..
- జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- అభివృద్ధి పనులపై సచివాలయంలో సమీక్ష..
  హాజరైన ఉన్నతాధికారులు

04

శిక్షణ తరగతులు షురూ..

- కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ఓరియంటేషన్ క్లాస్..
- నేడు, రేపు రెండు రోజులపాటు నిర్వహణ
- బహిష్కరించిన బీఆర్ఎస్.. హాజరైన బీజేపీ సభ్యులు

02

బుధవారం
11.12.2024
www.aksharadarbar.com

అక్షర దర్బార్
voice of the people తెలుగు దినపత్రిక



- అధికార పార్టీ నేతలను ఊరిస్తున్న పదవులు
- నామినేటెడ్ పోస్టుల భర్తీపై మరోమారు చిగురిస్తున్న ఆశలు
- త్వరలోనే పదవుల పందేరం అంటూ కాంగ్రెస్‌లో జోరుగా ప్రచారం..
- తొలి విడతలో 37 మందికి.. రెండో విడతలో ఏడుగురికి..
- మలి విడతలో వారికే ప్రాధాన్యం..!
- సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటన నేపథ్యంలో మరోసారి తెరపైకి చర్చ..
- 12, 13 తేదీల్లో హస్తినలోనే ఉండనున్న ముఖ్యమంత్రి !
- ఏఐసీసీ అగ్రనేతలు, కేంద్రమంత్రులతో భేటీకి ఛాన్స్?
- నామినేటెడ్ పోస్టుల భర్తీపై నిర్ణయం జరిగే అవకాశం

ఇంకెన్నాళ్లో..

అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి: తెలంగాణలో నామినేటెడ్ పదవులు అధికార పార్టీ నేతలను ఊరిస్తూనే ఉన్నాయి. త్వరలోనే మిగిలిన నామినేటెడ్ పోస్టుల భర్తీకి రాష్ట్ర సర్కార్ సిద్ధమైందనే ప్రచారం జరుగుతుండటంతో ఆశావహులంతా ఆతృతగా ఎదురుచూస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరి ఏడాది గడిచినా.. ఇప్పటి వరకు పూర్తిస్థాయిలో నామినేటెడ్ పదవులను భర్తీ చేయలేదు. మొదటి విడతలో 37 మందికి వివిధ కార్పొరేషన్లకు ఛైర్మన్లను నియమించిన పార్టీ రాష్ట్ర నాయకత్వం తర్వాత మరో ఏడుగురికి రెండో విడత కింద పదవులు అప్పగించింది. ఇంకా ముఖ్యమైన పలు రాష్ట్రస్థాయి కార్పొరేషన్ చైర్మన్లతోపాటు డైరెక్టర్ పోస్టులు, జిల్లా స్థాయి పదవులు భర్తీ కావాల్సి ఉంది. డిమాండ్ అధికంగా ఉండడంతో నాయకత్వం ఆచితూచి ముందుకుపోతోంది. మంత్రివర్గ విస్తరణతోపాటు పీసీసీ కూర్పు ఇప్పట్లో లేకపోయినా.. నామినేటెడ్ పోస్టులు మాత్రం అతి త్వరలోనే భర్తీ చేస్తారన్న టాక్ వినిపిస్తోంది. మరికొద్ది రోజుల్లోనే ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వెలువడుతాయనే సంకేతాలు అందుతున్నాయి. ఈ క్రమంలోనే సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ ఢిల్లీ పర్యటన ఆశావహుల్లో మళ్లీ ఆశలు రేకెత్తిస్తోంది.

- వారికి నో ఛాన్స్..

తెలంగాణ రాష్ట్రం సిద్ధించాక జరిగిన తొలి, మలి ఎన్నికల్లో రెండు పర్యాయాలు కాంగ్రెస్ అధికారానికి దూరమైనా.. పదేళ్లు పార్టీని కాపాడామని, కష్టాలు నష్టాలు ఎదుర్కొని నిలబడ్డామని నేతలు చెబుతున్నారు. ఇపుడు అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయినా పదవీ యోగానికి నోచుకోలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యేలతోపాటు ముఖ్య నేతలను నమ్ముకుని పనిచేసిన సీనియర్లు అటు రాష్ట్రస్థాయి కార్పొరేషన్లు, ఇటు జిల్లాస్థాయి పదవులను ఆశిస్తూ ఎదురు చూస్తున్నారు. అయితే.. గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో పోటీచేసిన ఓడిపోయిన నేతలకు నామినేటెడ్ పదవులు ఇవ్వకూడదని పార్టీ నిర్ణయించినట్లు సమాచారం. అంతేగాక.. ఎన్నికల్లో టికెట్లు త్యాగంచేసిన వారికే ప్రాధాన్యం కల్పించాలని కూడా నిర్ణయించినట్లు ప్రచారం జరుగుతోంది.

- స్థానిక ఎన్నికల్లోపే..

ఈక్రమంలోనే ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి పలువురు నాయకుల పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. అందులో ముఖ్యంగా టీపీసీసీ ఉపాధ్యక్షులు, సీనియర్ నేత దొమ్మటి సాంబయ్య, టీ పీసీసీ అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, సీనియర్ నేతలు ఈవీ శ్రీనివాస్, బట్టి శ్రీనివాస్‌తోపాటు మరికొందరు పదవుల కోసం ఎదురు చూస్తున్నారు. వీరిలో ఎక్కువ రాష్ట్రస్థాయి పదవులను ఆశిస్తున్న వారే ఉన్నారు. రాష్ట్ర స్థాయి కార్పొరేషన్లు, వాటిలో డైరెక్టర్ పోస్టులతోపాటు, జిల్లా స్థాయిలో కార్పొరేషన్ పదవులు, దేవాలయాల చైర్మన్ పదవులు, వ్యవసాయ మార్కెట్ పాలకవర్గాల్లో అనేక మంది పదవులు ఆశిస్తున్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను కూడా పరిగణలోకి తీసుకుని.. త్వరలోనే నామినేటెడ్ పదవులు భర్తీ చేయాలని పార్టీ యోచిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. అపుడే స్థానిక ఎన్నికల్లో పార్టీకి ఇబ్బందులు ఉండవని, ఆ నాయకులు బాధ్యత తీసుకుని పనిచేస్తారనే భావిస్తున్నట్లు సమాచారం. పదవులు ఆశిస్తున్న వారంతా ఇప్పటికే ఎమ్మెల్యేలతోపాటు పీసీసీ అధ్యక్షుడికి దరఖాస్తులు చేసుకున్నారు. కొందరి పేర్లతో కూడిన జాబితాను పార్టీ నాయకులు సిద్ధంచేశారని తెలుస్తోంది. ఆ జాబితాపై హైకమాండ్ ఆమోదముద్ర పడిన తరువాతనే పూర్తి వివరాలు బహిర్గతం అవుతాయని స్పష్టం చేస్తున్నారు. అంతేగాక పలు కీలకమైన కార్పొరేషన్ల కు అర్హులైన వారి కోసం పార్టీ అన్వేషణ చేస్తున్నట్లు సమాచారం. ఈనేపథ్యంలోనే అభ్యర్థుల వడపోత ముగించి లిస్ట్ ఫైనల్ చేసి ప్రకటించే ఛాన్స్ ఉందనే టాక్ వినిపిస్తోంది.

అగ్రనేతలతో సీఎం భేటీ..

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం జైపూర్ వెళ్లారు. తన బంధువులకు సంబంధించిన శుభకార్యం ఉండడంతో కుటుంబసభ్యులతో కలిసి జైపూర్‌కు చేరుకున్నారు. బుధవారం రాత్రికి ఢిల్లీకి వెళ్లనున్న సీఎం.. రెండు రోజుల పాటు పర్యటించనున్నట్టుగా తెలిసింది. ఢిల్లీ పర్యటనలో భాగంగా ఆయన కాంగ్రెస్ అగ్రనేతలతోనూ, కేంద్రమంత్రులతోనూ సమావేశం కానున్నారు. పార్టీ నేతలతో జరిగే సమావేశంలో నామినేటెడ్ పోస్టుల భర్తీ పై రేవంత్‌రెడ్డి చర్చించనున్నారు. కాగా, ముఖ్యమంత్రి వెంట పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, ఇతర ము ఖ్య నేతలు కూడా పాల్గొననున్నట్టుగా సమాచారం. రా ష్ట్రంలో నిర్వహించిన ప్రజాపాలన విజయోత్సవాలు, తె లంగాణ తల్లి విగ్రహావిష్కరణ తదితర అంశాలను అధి ష్ఠానానికి రేవంత్‌రె డ్డి వివరించే అవకాశాలు ఉన్నాయ ని పార్టీ వర్గాలు తెలియజేశాయి. పార్టీ రాష్ట్ర వ్యవహారా ల ఇన్‌ఛార్జి దీపాదాస్ మున్షీని కూడా అందుబాటులో ఉండాలని అధిష్ఠానం ఆదేశించినట్లు తెలిసింది. అలాగే కేంద్రమంత్రులతో సమావేశమై రాష్ట్రానికి రావాల్సిన నిధులు, అనుమతులపై పలు వినతులను సీఎం అందజేయనున్నారు.

రికార్డులను పరిశీలిస్తున్న డీఎంహెచ్ఓ అప్పయ్య

విధుల్లో నిర్లక్ష్యం చేస్తే చర్యలే..

డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య

అక్షర దర్బార్, పరకాల : నడికూడ మండలంలోని నడికూడ, కంఠాత్మకూర్ సబ్ సెంటర్లతో పాటు రాయపర్తి పీహెచ్ సీని బుధవారం హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ అప్పయ్య ఆకస్మిక తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించి సిబ్బంది సమయపాలన పాటించాలని సూచించారు. గర్భిణులు, చిన్నపిల్లలకు ఇచ్చే వాక్సిన్లను పరిశీలించారు. వైద్య సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో పీహెచ్ సీ వైద్యులు డాక్టర్ స్వాతి, డాక్టర్ దివ్య, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పకడ్బందీగా గ్రూప్-2

- పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి
- జిల్లావ్యాప్తంగా 82 పరీక్షా కేంద్రాలు.. 33, 005 మంది అభ్యర్థులు

అక్షరదర్బార్, హన్మకొండ : డిసెంబర్ 15, 16 తేదీల్లో నిర్వహించనున్న గ్రూప్ 2 పరీక్ష కోసం పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకటరెడ్డి తెలిపారు. ఈమేరకు బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకటరెడ్డి సంబధిత జిల్లా అధికారులతో కలిసి గ్రూప్ 2 పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లాలో గ్రూప్ 2 పరీక్షల నిర్వహణకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. జిల్లావ్యాప్తంగా 82 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని, 33, 005 మంది అభ్యర్థులు హాజరవుతున్నారని తెలిపారు. డిసెంబర్ 15న ఉదయం 10 గంటల నుండి 12:30, వరకు, మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5:30 వరకు ఎగ్జామ్ ఉంటుందన్నారు. డిసెంబర్ 16న ఇదే విధంగా జరుగుతాయన్నారు. నాలుగు దఫాలుగా పరీక్షలు ఉంటాయని, పరీక్ష కేంద్రంలోకి మొబైల్ ఫోన్స్ ఎలక్ట్రానిక్ వస్తువులతో రాకూడదన్నారు. అభ్యర్థులు పరీక్షకు ఉదయం 8:30 నిమిషాలకు, మధ్యాహ్నం 1.30 కు సెంటర్ లోకి చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వైవీ గణేష్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ తరగతులు షురూ..

- కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ఓరియంటేషన్ క్లాస్..
- నేడు, రేపు రెండు రోజులపాటు నిర్వహణ
- బహిష్కరించిన బీఆర్ఎస్.. హాజరైన బీజేపీ సభ్యులు

అక్షరదర్బార్, హైదరాబాద్: రాష్ట్రంలో కొత్తగా ఎన్నికైన శాసనసభ్యులు, శాసన మండలి సభ్యులకు శిక్షణా తరగతులు ప్రారంభమయ్యాయి. శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధ, గురువారాల్లో రెండు రోజులపాటు హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో తరగతులు నిర్వహించనున్నారు. కాగా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల శిక్షణ తరగతులను బీఆర్ఎస్ బహిష్కరించింది. ఈమేరకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటన విడుదల చేశారు. ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యుల హక్కులకు స్పీకర్ భంగం కల్గించేలా వ్యవహరించారన్న కేటీఆర్ తొలిరోజే తమ ఎమ్మెల్యేలను లోపలికి రాకుండా పోలీసులతో అరెస్టు చేయించారని ఆరోపించారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజా సమస్యలను ఎత్తిచూపేందుకు నిరసన తెలిపితే అరెస్టు చేశారని.. తమ ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపులపై నిర్ణయం తీసుకోకుండా స్పీకర్ నాన్చివేత ధోరణి అవలంబిస్తున్నారని బీఆర్ఎస్ విమర్శించింది. గత శాసనసభ సమావేశాల్లోనూ బీఆర్ఎస్ సభ్యుల గొంతు నొక్కేలా వ్యవహరించారని బీఆర్ఎస్ ఆరోపించింది. స్పీకర్ వ్యవహార శైలికి నిరసనగా ఓరియంటేషన్ సెషన్‌ను బహిష్కరిస్తున్నామని బీఆర్ఎస్ పేర్కొంది. ఇప్పటికైనా స్పీకర్ పార్టీలకు అతీతంగా వివక్ష లేకుండా వ్యవహరించాలని విజ్ఞప్తి చేసింది.

ఏసీపీని సన్మానించిన బీజేపీ నేతలు

ఏసీపీని సన్మానించిన బీజేపీ నాయకులు

అక్షర దర్బార్, పరకాల : పరకాల నూతన ఏసీపీగా బాధ్యతలు స్వీకరించిన సతీష్ బాబును మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన బిజెపి పరకాల పట్టణ ఉపాధ్యక్షులు సంఘ పురుషోత్తం, పరకాల పట్టణ ప్రధాన కార్యదర్శి కుక్కల విజయ్ కుమార్ బిజెపి నాయకులు కక్కు రాజు తదితరులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి

నర్సింహుల పేట ఎస్సై మాలోత్ సురేష్

అక్షర దర్బార్, నర్సింహులపేట : ఈ నెల 14న తొర్రూర్ కోర్టులో నిర్వహించే లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని నర్సింహులపేట ఎస్సై మాలోత్ సురేష్ అన్నారు. మంగళవారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొంటూ.. క్షణికావేశంలో, చెప్పుడు మాటలు, వ్యసనాలకు విని, చెడు బానిసలై, తొందరపాటు నిర్ణయాలతో కేసులు పెట్టుకొని ఏళ్లు, నెలల తరబడి కోర్టు కేసుల చుట్టూ తిరుగుతున్నవారికి కోర్టు చక్కటి అవకాశం కల్పించింది అన్నారు. కేసులు పెట్టి న వారు, శిక్ష అనుభవిస్తున్నవారు ఇరు వర్గాల న మ్మతితో రాజీ చేసుకోవాలి అనుకునేవాళ్లు ఈ నెల 13 నుండి 14 వరకు పోలీసు స్టేషన్ కు గానీ, కోర్టుకి గానీ హాజరైనట్లయితే విచారణ చేసి కేసులను పూర్తిగా కొట్టివేయనున్నట్లు తెలిపారు.



వధూవరులను ఆశీర్వదించిన నాగుర్ల

అక్షర దర్బార్, పరకాల : పరకాల పట్టణం లలిత కన్వెన్షన్ హాల్లో కందుకూరి విద్యాసాగర్ కుమారుడు అజిత్ –శివాని వివాహ వేడుకకు తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయనతోపాటు నాయకులు పసుల రమేష్, శ్రీనివాస్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలి

తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతిరెడ్డి

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న తిరుపతిరెడ్డి

అక్షర దర్బార్,తొర్రూరు : గ్రామీణ క్రీడలను ప్రోత్స హించాలని తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి అన్నారు. మండలం లోని హరిపిరాల గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తుందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి క్రికెట్ క్రీడోత్సవాలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ అలవడుతుందని, ప్రతి ఒక్కరూ క్రీడల్లో రాణించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ ఇట్టె శ్యాంసుందర్ రెడ్డి, గ్రామ అధ్యక్షుడు తోట అశోక్, కాంగ్రెస్ నాయకులు వెన్నెం సోమిరెడ్డి, కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రావుల కిషన్ రెడ్డి, బైరుపాక వెంకన్న, యువజన నాయకులు పరశురాములు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

కెనాల్ పనులు త్వరితగతిన పూర్తి చేయండి

కాటారం సబ్ కలెక్టర్ మాయాంక్ సింగ్

రైతులతో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ మయాంక్

అక్షర దర్బార్,మహదేవపూర్: చిన్న కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులో భాగంగా మహదేవపూర్ మండలంలోని మందరం చెరువు ఎర్ర చెరువు నుండి వెళ్లే మెయిన్ కెనాల్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కాటారం సబ్ కలెక్టర్ మాయాక్ సింగ్ అధికారులకు ఆదేశించారు. బుధవారం మండలంలోని మందరం చెరువు ఎర్ర చెరువు నుండి వెళ్లే మెయిన్ కెనాల్, డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ భూసేకరణ పనులను మహదేవపూర్ , బొమ్మపూర్ ఎలికేశ్వరం గ్రామాలలో క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారు. ఆయన వెంట తహసిల్దార్ ప్రహల్లాద రాథోడ్, డిప్యూటీ తహశీల్దార్ కృష్ణ, డిప్యూటీ ఇన్స్పెక్టర్ గణేష్ జాదవ్, సర్వయర్ రాజ రమేష్, గిరిధవర్ జగన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

రామరాజును పరామర్శించిన ఎర్రబెల్లి

అక్షర దర్బార్,తొర్రూరు/ పెద్దవంగర : మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలం లోని వడ్డేకొత్తపల్లి గ్రామానికి చెందిన మాజీ వార్డు మెంబర్ కేశబోయిన రామరాజు అనారోగ్యంతో బాధప డుతూ.. హాస్పటల్లో చికిత్స పొంది ఇంటి వద్ద ఉంటున్న విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు బుధవారం వారిని వారి స్వగృహంలో పరామర్శించి భరోసా కల్పించారు. వారి వెంట బీఆర్ఎస్ మండల నాయకులు తదితరులు ఉన్నారు.

అదుపు తప్పి చెరువులో పడిన కారు

ఒకరు మృతి, మరొకరికి గాయాలు

అక్షర దర్బార్, నర్సంపేట : మండలంలోని మాధన్నపేట చెరువు కట్టపై ఒక కారు అదుపు తప్పి చెరువులోకి దూసుకెళ్లిన ఘటనలో ఒక వ్యక్తి మృతి చెందగా, మరో వ్యక్తి ప్రేమ్ కుమార్ ప్రాణాలతో బయటపడ్డాడు. దీంతో సమాచారం అందుకున్న నర్సంపేట పోలీసులు గజ ఈతగాళ్ళతో చెరువును గాలించి మృత దేహాన్నిబయటికి తీశారు. మృ తుడు మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలానికి చెం దిన మిరియాల విష్ణు (30)గా గుర్తించారు. మృతుడు వ్యవసాయ విస్తానాధికారిగా పని చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు

నూతన వధూవరులను ఆశీర్వదించిన డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

అక్షర దర్బార్, దుగ్గొండి : మండలంలోని వెంకటాపురం గ్రామంలో బీజేపీ సీనియర్ నాయకులు కడివండి లింగాచారి– కవిత దంపతుల కుమార్తె హారిక–శ్రీకాంత్ వివాహ వేడుకలకు బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట మండల ప్రధాన కార్యదర్శి చెల్పూరి రాజు, మండల సీనియర్ నాయకులు ఏరుకొండ కర్ణాకర్, బొమ్మగాని రమేష్, పొగాకు దేవేందర్, మండల యువ నాయకులు పొగాకు విగ్నేష్ గౌడ్, యువ మోర్చా జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు, మండల సోషల్ మీడియా ఇన్చార్జ్ బత్తుల నాగరాజు, ఐలాపురం హైగ్రీవచారి తదితరులు పాల్గొన్నారు.



వధూవరులను ఆశీర్వదిస్తున్న రాణా ప్రతాపరెడ్డి

శ్రీకృష్ణుడి విగ్రహానికి పూలమాల వేస్తున్న ప్రిన్సిపాల్

చిన్నారులతో మోర్తాల రామరాజు, జ్యోతి, భవాని

బాలాజీ విద్యాసంస్థల్లో ఘనంగా గీతా జయంతి వేడుకలు

అలరించిన చిన్నారుల నృత్యాలు

విద్యార్థులకు పోటీలు, విజేతలకు బహుమతులు

అక్షర దర్బార్, నర్సంపేట/నర్సంపేట రూరల్ : బాలాజీ విద్యాసంస్థల్లోని బాలాజీ టెక్నో స్కూల్, అక్షర ది స్కూల్, బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూళ్లలో బుధవారం గీతా జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు శివనందిని, అద్వైత, అవని చేసిన సాంస్కృతిక నృత్యాలు, పాటలు అలరించాయి. భగవద్గీత శ్లోకాలు, భక్తి పాటలపై పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ.. భగవద్గీత ప్రపంచంలో ప్రముఖంగా చెప్పుకోదగిన వ్యక్తిత్వ వికాస గ్రంథమని అన్నారు. పని చేయడంపైన మాత్రమే మనకు అధికారం ఉంది కానీ దాని ఫలితంపై లేదని భగవాన్ శ్రీకృష్ణుడు భగవద్గీతలో చెప్పిన ఈ అద్భుతమైన మాట ప్రతి ఒక్కరం మన జీవితాలకు అన్వయించుకున్నప్పుడు జీవితంలో నిరాశా నిస్పృహలు మన దరి చేరవని అన్నారు.కార్యక్రమంలో బాలాజీ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ముత్తార రామరాజు బాలాజీ టెక్నో స్కూల్ ప్రిన్సిపల్ పెరుమల రాజేంద్రప్రసాద్ బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ ప్రిన్సిపల్ జ్యోతి, అక్షర ది స్కూల్ ప్రిన్సిపల్ భవానీలతో పాటు ఎం.డి.రియాజుద్దీన్, యాకూబ్ రెడ్డి, ప్రదీప్, భవానీ చంద్ , విశాలాక్షి తదితరులు పాల్గొన్నారు.

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

- కొంప ముంచుతున్న ఆన్‌లైన్ గేమ్స్.. షేర్ మార్కెట్‌లో పెట్టుబడులు
- సరదాగా మొదలుపెట్టి బానిసలవుతున్న యూత్..
- అప్పులపాలై ఆస్తులు కోల్పోతున్న కొందరు
- ఆత్మహత్యలకు పాల్పడుతున్న మరికొందరు
- ఇటీవల వరుస ఘటనలతో కలకలం
- గత ఏడాది నర్సంపేటలో ఇంటర్ విద్యార్థి..
- ఈ యేడు ఫిబ్రవరిలో డిగ్రీ విద్యార్థి బలవన్మరణం
- తాజాగా మంచిర్యాల జిల్లాలో ల్యాబ్ టెక్నీషియన్ కుటుంబం..
- గడ్డిమందుతాగి ఆత్మహత్యాయత్నం..
- ఎంజీఎంలో చికిత్స పొందుతూ తల్లి, తండ్రి, సోదరి మృతి..
- ప్రాణాపాయ స్థితిలో యువకుడు..

దారుణం..!

అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి : ఆన్‌లైన్ గేమింగ్‌కు యూత్ ఎడిక్ట్ అవుతోంది. సరదాగా మొదలుపెట్టి.. ఆ తర్వాత బానిసలైపోతున్నారు. అంతటితో ఆగకుండా కొంతమంది యువకులు అప్పులు చేసి మరి గేమ్స్ ఆడుతున్నారు. ఆన్‌లైన్ గేమ్స్‌తో తమ ఆస్తులను కోల్పోతున్న వారు కొందరైతే.. అప్పుల్లో కూరుకుపోయి చివరకు ప్రాణాలు తీసుకుంటున్న వాళ్లు మరికొందరు. ఆన్‌లైన్ గేమ్స్ కారణంగా ఇప్పటికే అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. తాజాగా మంచిర్యాల జిల్లా తాండూర్ మండలం కాసిపేట గ్రామంలో ఇలాంటి హృదయవిదారక ఘటనే చోటుచేసుకుంది. ఆన్‌లైన్ గేమ్స్.. షేర్ మార్కెట్‌లో పెట్టుబడులు ఓ కుటుంబాన్ని ఛిన్నాభిన్నం చేశాయి. రూ. 30 లక్షలకు అప్పు చేరడంతోపాటు వడ్డీలు పెరిగిపోవడంతో తీర్చేదారి లేక కుటుంబం ఆత్మహత్యకు యత్నించింది. వరంగల్ ఎంజీఎం దవాఖానలో చికిత్స పొందుతూ ముగ్గురు మృతి చెందడం.. మరొకరు కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతుండటం గమనార్హం.

అప్పుల ఒత్తిడితో ..

మంచిర్యాల జిల్లా తాండూర్ మండలం కాసిపేట గ్రామానికి చెందిన సమ్ముద్రాల మొండయ్య చిరు వ్యాపారి. ఆయనకు భార్య శ్రీదేవి, కూతురు చైతన్య, కొడుకు శివప్రసాద్ ఉన్నారు. కూతురు చైతన్య దివ్యాంగురాలు. కాగా శివప్రసాద్ ల్యాబ్ టెక్నీషియన్‌గా విధులు నిర్వహిస్తున్నాడు, ఆన్‌లైన్ గేమ్స్ ఆడటం.. స్టాక్ మార్కెట్లో పెట్టుబడులు పెట్టడం ఎలాగో యూట్యూబ్ చూసి తెలుసుకున్నాడు. సులువుగా డబ్బు సంపాదించవచ్చన్న ఆలోచనతో ఆన్‌లైన్ గేమ్స్‌తోపాటు స్టాక్ మార్కెట్లో పెట్టుబడి పెట్టాడు. దీనికోసం పలువురి వద్ద రూ. 30 లక్షల వరకు అప్పులు చేశాడు. వడ్డీలు పెరిగిపోవడంతోపాటు అప్పులు తీర్చే దారి లేకుండాపోయింది. ఈక్రమంలో అప్పులు తీర్చాలని ఒత్తిడి పెరగడంతో మనస్తాపం చెందిన మొండయ్య, శ్రీదేవి, శివప్రసాద్, చైతన్య మంగళవారం తెల్లవారుజామున కూల్ డ్రింక్‌లో గడ్డి మందు కలుపుకుని తాగారు. బంధువులు అప్రమత్తమై బెల్లంపల్లి ప్రభుత్వ దవాఖానకు తీసుకెళ్లగా పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూనే బుధవారం మొండయ్య (60) , శ్రీదేవి (50), చైతన్య (30) మరణించారు. శివప్రసాద్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

వైద్యుల నిర్లక్ష్యం !

కాగా.. ఎంజీఎం ఆస్పత్రిలో రోగుల పట్ల వైద్యులు తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారని బాధిత కుటుంబ సభ్యులు మండిపడుతున్నారు. ఎంజీఎం వైద్యులు జనరల్ మెడికల్ వార్డులో చికిత్స అందించడంతోనే ముగ్గురు మృతి చెందారని ఆరోపిస్తున్నారు. సముద్రాల మొండయ్య (60), సముద్రాల శ్రీదేవి (50), చైతన్య (30) మృతికి వైద్యుల నిర్లక్ష్యమే కారణమని ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. AMC వార్డులో చికిత్స అందించాల్సిన రోగులకు జనరల్ వార్డుకు తరలించడంతో ముగ్గురు మృతి చెందినట్లు ఆవేదన చెందుతున్నారు. ప్రస్తుతం ప్రాణాపాయ స్థితిలో ఉన్న శివప్రసా ద్‌కు కూడా జనరల్ వార్డులోనే చికిత్స అందిస్తున్నారని, పరిస్థితి విషమంగా ఉన్నప్పటికీ జనరల్ వార్డులోనే వైద్య సేవలు అందించడమేంటని వైద్యుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు.

వరుస ఘటనలు..

- 2023 నవంబర్‌లో ఆన్‌లైన్ గేమింగ్‌కు ఓ ఇంటర్ విద్యార్థి బలయ్యాడు. నర్సంపేట బిట్స్ కళాశాలలో ఇంటర్ విద్యార్థి స్నేహితులతో కలిసి సరదాగా ఆన్‌లైన్ గేమింగ్ మొదలుపెట్టి.. బానిసగా మారాడు. ఈక్రమంలోనే అప్పుల్లో కూరుకుపోయాడు. అప్పులు తీర్చే మార్గంలేక ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.
- 2024 ఫిబ్రవరి 11న దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో డిగ్రీ విద్యార్థి ఎలుకల మందుతాగి ఆత్మహత్య చేసుకున్నాడు. కూకట్‌పల్లిలోని కాలేజీలో డిగ్రీ చదువుతున్న యువకుడు ఆన్‌లైన్ గేమ్‌లు ఆడేవాడు. తల్లిదండ్రులకు తెలియకుండా రుణ యాప్‌లతోపాటు స్నేహితుల వద్ద అప్పు తీసుకున్నాడు. వడ్డీలు పెరిగిపోవడంతో ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్నాడు.

- రింగ్ రోడ్డు, ఎయిర్‌పోర్టుకు యుద్ధప్రాతిపదికన భూసేకరణ చేపట్టాలి
- ప్రాధాన్యతా క్రమంలో పనులు చేపట్టాలి
- నిర్ణీత గడువులోగా పూర్తిచేయాలి
- వరంగల్ అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి..
- జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి పొంగులేటి
- అభివృద్ధి పనులపై సచివాలయంలో సమీక్ష
- హాజరైన ఉన్నతాధికారులు

డీపీఆర్ లు సిద్ధం చేయండి

హైదరాబాద్ :– వరంగల్ నగర అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ, వరంగల్ జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా పర్యటనలో అక్కడి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అనేక హామీలు ఇవ్వారని, ఈ నేపధ్యంలో ప్రభుత్వ ప్రాధాన్యతలను దృష్టిలో పెట్టుకుని అభివృద్ధి పనులను యుద్ధ ప్రతిపాదికన చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వరంగల్ నగర అభివృద్ధిపై బుధవారం సచివాలయంలోని తన కార్యాలయంలో వరంగల్ జిల్లా మంత్రులు కొండా సురేఖ, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డితో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో వరంగల్ నగర అభివృద్ధి, ఐఆర్ఆర్, ఓఆర్ఆర్, భద్రకాళి చెరువు, విమానాశ్రయం తదితర అంశాలపై ప్రధానంగా చర్చించారు.

జాతీయ రహదారులకు కనెక్టివిటీ ఉండాలి

ఈసందర్భంగా మంత్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రతి ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్‌లను త్వరితగతిన తయారు చేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. వరంగల్ నగరంలో నిర్మించే రింగ్ రోడ్డు జాతీయ రహదారులకు కనెక్టివిటీ ఉండేలా చూడాలని, ఈ ప్రాజెక్టుకు భూసేకరణను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని సూచించారు. ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి అవసరమైన భూసేకరణను, భద్రకాళి చెరువు శుద్దీకరణ పనులను వేగవంతంగా చేపట్టాలని ఆదేశించారు. ప్రాధాన్యత క్రమంలో పనులను చేపట్టి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో మున్సిపల్ శాఖ కార్యదర్శి దాన కిశోర్, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ శ్రీదేవి, మైనింగ్ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్, వరంగల్, హన్మకొండ జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారదా, ప్రావీణ్య, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాఖేడే తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

మోహన్ బాబుకు ఊరట

విచారణకు హాజరుకావాలని పోలీసుల నోటీసులు
స్టే ఇవ్వాలని హైకోర్టును ఆశ్రయించిన మోహన్ బాబు
24వ తేదీ వరకు మినహాయింపు ఇచ్చిన న్యాయస్థానం

అక్షరదర్బార్, హైదరాబాద్: సినీ నటుడు మోహన్‌బాబుకు బిగ్ రిలీఫ్ లభించింది. తనపై నమోదైన కేసులకు సంబంధించి విచారణకు హాజరు కావాలని పోలీసులు మోహన్‌బాబుకు నోటీసులు జారీచేశారు. పోలీసుల నోటీసులపై మోహన్‌బాబు తనకు విచారణ నుంచి మినహాయింపు ఇవ్వాలని తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. కోర్టులో లంచ్‌మోషన్ పిటిషన్ వేయగా.. విచారణ జరిపిన జస్టిస్ విజయ్ సేన్ రెడ్డి ధర్మాసనం పోలీసుల ముందు విచారణ నుంచి మినహాయింపు ఇచ్చింది. తదుపరి విచారణను ఈనెల 24వ తేదీకి వాయిదా వేసింది. ఇప్పటికే కుటుంబంలో తలెత్తిన వివాదంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న మోహన్‌బాబుకు న్యాయస్థానంలో ఉపశమనం లభించింది. ప్రస్తుతం ఆయన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

హైకోర్టు ఏమందంటే..

ప్రస్తుతం తన ఆరోగ్య పరిస్థితి బాగోలేదని, ఈ పరిస్థితుల్లో పోలీసుల విచారణకు హాజరుకాలేనని మోహన్‌బాబు హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన కోర్టు మోహన్‌బాబుకు పోలీసులు జారీచేసిన నోటీసులపై స్టే విధించింది. రెండు పరస్పర ఫిర్యాదులకు సంబంధించిన కేసులు కాకుండా.. మోహన్‌బాబుపై మరో కేసు నమోదైందని పోలీసుల తరఫున న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. జర్నలిస్ట్‌పై దాడిచేసిన ఘటనపై మోహన్‌బాబుపై మరో క్రిమినల్ కేసు నమోదైందని కోర్టుకు తెలిపారు. నోటీసులు అందుకున్న మంచు మనోజ్ ఇవాళ విచారణకు హాజరయ్యారని తెలిపారు. మరోవైపు మోహన్‌బాబు ఇంటి దగ్గర పోలీస్ పికెట్ ఏర్పాటు చేయాలని మోహన్‌బాబు తరఫు న్యాయవాది నగేష్ కోర్టును కోరారు. పోలీస్ పికెట్ ఏర్పాటుచేయడం సాధ్యం కాదని పోలీసులు కోర్టుకు తెలిపారు. ఈ క్రమంలో ప్రతి రెండు గంటలకు ఓసారి మోహన్‌బాబు ఇంటి వద్ద పరిస్థితిని సమీక్షించాలని పోలీసులకు కోర్టు ఆదేశాలు జారీచేసింది.

మమ్మల్ని పట్టించుకోండి మహాప్రభో!

- వివక్షకు గురువుతున్న కాటారం పురవీధులు
- విస్మరిస్తున్న సంబంధిత అధికారులు
- డ్రైనేజీ,సీసీ రోడ్లు, పరిశుభ్రత నిర్వహణ నిల్
- ఇబ్బందులు పడుతున్న ఆయా కాలనీవాసులు

అక్షర దర్బార్, కాటారం: కాటారం... ఇప్పుడీ పేరు ఐదు మండలాలకు పెద్ద దిక్కుగా కాటారం సబ్ డివిజన్ పేరుతో పిలువబడుతున్న ప్రాంతం.. ప్రస్తుతం కాటారంలో ఓ ఐఏఎస్ స్థాయి అధికారి సబ్ కలెక్టర్ పర్యవేక్షణలో అధికార యంత్రాంగం నడుస్తున్నది.మంథని నియోజకవర్గంలో కీలక ఓట్లు ఈ ప్రాంతం నుండే పోలవుతుండగా జిల్లా తర్వాత అంతటి స్థాయి ఉన్న పట్టణంగా క్రమక్రమంగా విస్తరించుకుపోతున్నది. ఓ వైపు రియల్ ఎస్టేట్ మరోవైపు ఇతర ప్రాంతాలకు చెందిన వారు కాటారంకు వచ్చి సెటిల్ అవుతుండగా దినదినాభివృద్ధి చెందుతూ మున్సిపాలిటీ వైపు అడుగులు పెడుతున్నది. అలాంటిది ఐదు మండలాలకు పెద్ద దిక్కుగా ఉన్న కాటారం మండలకేంద్రంలోని పురవీధులు అధ్వాన్నంగా ఉంటున్నాయి. ముఖ్యంగా కాటారం సెంటర్కు అతి దగ్గరలోనే అయ్యప్పవీధి పక్కన బొప్పారం ఆటో స్టాండ్గా పిలుచుకునే ఈ వీధిలో ఇతర ప్రాంతాలకు చెందిన కుటుంబాలు నివసిస్తుండగా కనీసం సీసీ రోడ్డు లేని దుస్థితి ఏర్పడిందంటూ కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.డెవలప్ అవుతున్న కాటారం అని ఇక్కడికొచ్చి సెటిలైతే ఈ గల్లీని కనీసం ఓ ప్రజాప్రతినిధి, అధికారి కానీ పట్టించుకున్న పాపాన పోలేదని ఆరోపిస్తున్నారు. మాకు ఓటు హక్కు లేదనుకుంటున్నారేమోనని కానీ ఇక్కడ మాకు హక్కు ఉందని జర మమ్మల్ని పట్టించుకోండి మహాప్రభో అంటూ కాలనీవాసులు వేడుకుంటున్నారు. ఓవైపు ఐటీ మినిస్టర్ శ్రీధర్ బాబు సొంత మండలంపై ఉన్న మమకారంతో అభివృద్ధికి నిధులు కేటాయిస్తున్నట్లు పేపర్లలో చూస్తున్నామని కానీ మా గల్లీని పట్టించుకున్న నాథుడే కరువయ్యాడని వేదనపడుతున్నారు. సీసీ రోడ్లు ఉన్న గల్లీలకే మరలా సీసీ రోడ్లు వేయిస్తున్నారని పూర్తిగా ఛిద్రమైన మా గల్లీకి సీసీ రోడ్డు వేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

- వివక్షకు గురవుతున్న కాలనీలు

కాటారం మెయిన్ సెంటర్లోని కేడీసీసీ ఎదురుగా ఉండే ఈ గల్లీ వివక్షను వివక్షకు గురవుతున్నదని కాలనీవాసులు వేదన పడుతున్నారు. కాలనీలో దళితులు ఎక్కువగా ఉంటారనే కారణంతోనే అధికారులు.ప్రజాప్రతినిధులు పట్టించుకోవట్లేదని రాబోయే ఎన్నికల్లో మా ఓట్లు అవసరం లేదా అంటూ ప్రశ్నిస్తున్నారు. మా గల్లీకి సీసీ రోడ్డు, డ్రైనేజీ సిస్టం, వీధి లైట్లు, పారిశుద్ధ్య నిర్వహణ ఇవన్నీ అసలే ఉండవని పేరుకే కాటారం వాసులుగా ఉంటున్నప్పటికీ బాహ్య ప్రపంచానికి దూరంగా ఉంటున్నట్లు అనిపిస్తున్నదని కాలనీ వాసులు వాపోతున్నారు. ఎవరైనా ప్రజాప్రతినిధులను, అధికారులను కలిసి చెప్పుకుందామంటే మాకెవ్వరూ తెలియదని మాకు రాజకీయ నేపథ్యం లేకపోవడంతోనే వివక్షకు గురిచేస్తున్నారంటూ వెల్లడిస్తున్నారు. అలాగే వీధి లైట్లు లేకపోవడంతో రాత్రైతే చాలు ఆకతాయిలు ఈ గల్లీ కి చేరుకుని చిమ్మచీకట్లలో గంజాయి, మద్యం సేవిస్తారని అటుగా వెళ్లాలంటేనే సాహసంతో కూడుకున్న చర్యగా భావించాల్సి వస్తోందని బాధపడుతున్నారు. అలాగే ఉదయం బయటికి వెళ్దామంటే ఆటో స్టాండ్ ఆటోలు కాలనీ నుండి రోడ్డుకు పోకుండా అడ్డంగా పెడుతుంటారని ఆటోలను అక్కడి నుండి తీయమంటే గొడవలకు దిగుతున్నారని ఏం చేయలేని స్థితిలో మిన్నకుండి మిన్నకుండిపోతున్నట్లు చెబుతున్నారు.ఇలా ఈ ఒక్క వీధియే కాకుండా వివక్షకు గురవుతున్న వీధులు చాలా ఉన్నాయని వాటిని పట్టించుకుని కాటారంకు ఉన్న బ్రాండ్ ను కాపాడాలంటూ ప్రజానికం కోరుకుంటుంది.

- ఫోటోలకే పరిమితమవుతున్న అధికారులు

కాటారం మండలకేంద్రం అభివృద్ధిని పట్టించుకోవాల్సిన అధికారులు కేవలం ఫోటోలకు ఫోజులిస్తున్నారే తప్పా అభివృద్ధిని మాత్రం పట్టించుకోవట్లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. ఎక్కడైనా అఫీషియల్ ప్రోగ్రాం ఉందా అని ఆరా తీస్తున్నారని అక్కడికి వెళ్లామా ..ఫోటో దిగామా.. ఉన్నతాధికారులకు,మీడియాకు పెట్టామా..తిరిగి ఇంటికి వెళ్లామా.. అనే రీతిలో వారి విధి నిర్వహణ కొనసాగుతున్నట్లు కాటారం ప్రజలు ఆరోపిస్తున్నారు.మొన్నటికిమొన్న దసరా పండుగకు బతుకమ్మ ఆడుదామంటే వీధిలైట్లు లేక చీకట్లోనే బతుకమ్మలు ఆడిన సందర్భాలున్నాయని దీనికి ప్రధాన కారణం అధికారుల నిర్లక్ష్యమేనంటూ ఆయా కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. కాగా స్థానిక ఎలక్షన్లు సమీపిస్తున్న తరుణంలో ప్రజాప్రతినిధి స్థానాలను ఆశిస్తున్న వ్యక్తులైన ప్రభుత్వం కేటాయిస్తున్న నిధులతో ఇలాంటి వీధులను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందంటూ పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా పట్టించుకోవాలని లేదంటే అంతా ఏకమై మీ నిర్లక్ష్య వైఖరి తీరుపై మంత్రి శ్రీధర్ బాబు కు ఫిర్యాదు చేస్తామంటూ ఆయా కాలనీ వాసులు పేర్కొంటున్నారు.

అంగన్ వాడీలు మరింత పటిష్టం..

- మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క
- నారాయణపూర్ లో నూతన భవనానికి శంకుస్థాపన

అక్షరదర్బార్, ములుగు: పూర్వ ప్రాథమిక విద్యను పటిష్టం చేయడానికే శాశ్వత అంగన్వాడీ భవనాల నిర్మాణం చేపట్టనున్నట్లు రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క అన్నారు. బుధవారం ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని నారాయణ పూర్ గ్రామంలో పాఠశాల ప్రాంగణంలో ఉన్న అంగన్వాడీ కేంద్రం నూతన భవనానికి సీతక్క శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం పూర్వ ప్రాథమిక విద్యను మరింత పటిష్టం చేయాలని ఉద్దేశ్యంతో అంగన్వాడీ కేంద్రాలకు శాశ్వత భవనాలను నిర్మించడం జరుగుతుందని, అందులో భాగంగానే నారాయణపూర్ గ్రామంలో నూతన భవనానికి శంకుస్థాపన చేశామని అన్నారు. పిల్లల మానసిక వికాసం పూర్వ ప్రాథమిక విద్యతోనే జరుగుతుందని, అందులో భాగంగానే చక్కని పౌష్టికాహారంతోపాటు పిల్లలకు ఆటపాటలతో కూడిన పూర్వ ప్రాథమిక విద్యను అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం మంత్రి చేతుల మీదుగా గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం పరిధిలో ఉన్న గర్భిణులకు సీమంతాలు, పిల్లలకు అన్నప్రాసన, అక్షరాభ్యాసాలు నిర్వహించారు.

చిన్నారికి ఉగ్గు తినిపిస్తున్న మంత్రి సీతక్క

14న రేగొండకు మంత్రుల రాక

అక్షరదర్బార్, రేగొండ: రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఈనెల 14న రేగొండ మండలంలో పర్యటించనున్నారు. పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో వారు పాల్గొననున్నారు. ఈ నేపథ్యంలో రేగొండ మండలంలోని రామన్నగూడెం క్రాస్ రోడ్డు వద్ద హెలీప్యాడ్ స్థలాన్ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు బుధవారం పరిశీలించారు. ఎమ్మెల్యే వెంట ఆర్ అండ్ బీ డీఈఈ గౌస్ పాషా, చిట్యాల సీఐ మల్లేష్, రేగొండ ఎస్సై సందీప్, కాంగ్రెస్ పార్టీ నేతలు ఉన్నారు.

మోహన్ బాబును అరెస్ట్ చేయాలి

- గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ వద్ద జర్నలిస్టుల నిరసన

అక్షరదర్బార్, హన్మకొండ: మీడియా ప్రతినిధులపై దాడి చేసి విచక్షణా రహితంగా వ్యవహరించిన నటుడు మంచు మోహన్ బాబుపై కఠిన చర్యలు తీసుకోవాలని జర్నలిస్టులు డిమాండ్చేశారు. ఈమేరకు బుధవారం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఆవరణలో బుధవారం భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. విధి నిర్వహణలో ఉన్న టీవీ9 జర్నలిస్ట్ రంజిత్, టీవీ 5 కెమెరామెన్ సూర్యం, ఈటీవీ కంట్రిబ్యూటర్ లపై సినీ నటుడు మోహన్ బాబు దాడి చేసిన ఘటనను ఖండిస్తూ జర్నలిస్ట్ యూనియన్ల నేతలు, పలువురు జర్నలిస్టులు నల్లబ్యాడ్జిలు, హెల్మెట్లు ధరించి నిరసనకు దిగారు. కేంద్రం స్పందించి ఆయనకు ఇచ్చిన పద్మశ్రీ అవార్డును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభంగా ఉన్న జర్నలిస్టులపై దాడి హేయమైన చర్యగా అభివర్ణించారు. మోహన్ బాబును అరెస్టు చేసి చేయాలని, ఆయనపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్య, కోశాధికారి అమర్, టీయూడబ్ల్యూజే 143 రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీఆర్.లెనిన్, జిల్లా అధ్యక్షుడు మస్కపురి సుధాకర్, టీయూడబ్ల్యూజే-ఐజేయూ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వేణుమాధవ్, మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గడ్డం కేశవమూర్తి, సీనియర్ జర్నలిస్టులు గిడుగు కృష్ణమోహన్, పొగాకుల అశోక్, కేకే, టీయూడబ్ల్యూజే-143 వరంగల్ జిల్లా కన్వీనర్ కక్కెర్ల అనిల్ కుమార్ గౌడ్, జర్నలిస్టులు పబ్బు సతీష్, వేణు, తిరుపతి, వెంకటరత్నం, రవి చంద్ర, చేతి శ్రీనివాస్, గొట్టె వెంకన్న, వేణుప్రసాద్,ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు గోకారపు శ్యాంకుమార్, బొడిగ శ్రీను, సహాయ కార్యదర్శి పొడిచెట్టి విష్ణువర్ధన్, ఈసీ మెంబర్లు గుండబోయిన దిలీప్, దొమ్మటి శ్రీకాంత్, జనగాని ఆంజనేయులు, ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బానోత్ వెంకట్, బూరం ప్రశాంత్, తోట తిరుమల్, అనిల్, వెంకట్, రాకేష్, పాషా తదితరులు పాల్గొన్నారు.